ప్రభాత
తెలుగు దినపత్రిక
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 210
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం 12-03-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories

Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009

## ఎన్నికల షెడ్యూల్ వేళ కేంద్రం సంచలన నిర్ణయం




**జయభేరి, న్యూ ఢిల్లీ:**

లోక్సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న వేళ కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. CAAపై ఇవాళే రూల్స్ (విధివిధానాలు) నోటిఫై చేయనున్నట్లు సమాచారం. మతపరమైన హింస కారణంగా 2014, డిసెంబర్ 31 కంటే ముందు పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి వలస వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రిస్టియన్లకు పౌరసత్వం తీసుకొచ్చేలా CAA తీసుకురాగా.. ముస్లింలకు మినహాయించడంపై వివాదం నెలకొంది. కాగా, కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని 2019 లోక్సభ ఎన్నికలకు ముందే తీసుకువచ్చింది. అయితే కొన్ని ప్రాంతాలు, వర్గాల నుంచి వచ్చిన ఆందోళనలు, నిరసనల నేపథ్యంలో సీఏఏ అమలును కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. అయితే 2024 ఎన్నికలకు ముందే దేశంలో ఈ సిటిజన్షిప్ అమెండ్మెంట్ యాక్ట్ సీఏఏను అమలు చేయాలని మోడీ సర్కార్ తీవ్రంగా కసరత్తు చేసింది. ఈ క్రమంలోనే పలువురు కేంద్రమంత్రులు, బీజేపీ నేతలు దీనికి సంబంధించి.. కొంత సమాచారాన్ని కూడా ఇచ్చారు. అంతా ఊహించినట్లుగానే ఇవాళ రాత్రే దీనిపై విధివిధానాలు ఖరారు చేయనున్నారు.

## ఎన్నికల షెడ్యూల్ విడుదలపై ఈసీ ఆదేశాలు




దేశంలో సార్వత్రిక ఎన్నికల కోలాహలం నెలకొంది. షెడ్యూల్ విడుదలకు ఎంతో సమయం లేదు. గడువు సమీపించింది. ఇంకో రెండు మూడు రోజుల్లో షెడ్యూల్ విడుదల కానుంది. దీనితో పాటే దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుంది. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మంగా తీసుకుంటోన్నాయి అన్ని పార్టీలు. వరుసగా మూడోసారి అధికారంలోకి రావడానికి భారతీయ జనతా పార్టీ సారథ్యంలో ఎన్డీఏ.. ఈ సారి గద్దెనెక్కడానికి ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. దీనికి ...మిగతాది 2 లో

## తన జీవితాన్ని దేశ సేవకు అంకితం

» తండ్రి మిలిటరీ యూనిఫాం ధరించి ఆర్మీ లో అత్యున్నత పదవి పొందిన యువతి



**జయభేరి, న్యూ ఢిల్లీ మార్చ్ 11**

దేశం కోసం ప్రాణాలు అర్పించిన తన తండ్రి మిలిటరీ యూనిఫాం ధరించి ఓ యువతి భారత ఆర్మీ లో అత్యున్నత పదవి చేపట్టింది. తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తూ తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేసింది.దాదాపు 20 ఏళ్ల క్రితం మేజర్ నవ్నీత్ వాట్స్ జమ్మూకశ్మీర్లో విధులు నిర్వహిస్తూ అమరుడయ్యారు. మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయిన ఆయన కుమార్తె ఇనాయత్ వాట్స్ తండ్రి దేశభక్తిని పుణికిపుచ్చుకుని తాజాగా సైన్యంలో చేరింది. ...మిగతాది 2 లో




2లో

# ఇందిరమ్మ ఇల్లు పేదల హారివిల్లు

**శ్రీరామచంద్రుడు సాక్షిగా... శ్రీకారం చుట్టుకున్న మరో సంక్షేమ పథకం**
**ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్**



## కాంగ్రెస్ కైట్ కహానీ..

» మారిపోతున్న సమీకరణాలు

**జయభేరి, హైదరాబాద్, మార్చి 11:**

హైదరాబాద్ పాత బస్తీలో తిరుగులేని ఆధిపత్యం ఉన్న ఎంఐఎం పార్టీ రాజకీయాల గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం మజ్లిస్, బీఆర్ఎస్ లు అవిభక్త కవలలుగా కలిసిమెలిసి ఉన్నాయి. అప్రకటిత మిత్రపక్షాలుగా ఎన్నికలలో ఒకరికి ఒకరు తోడ్పడ్డాయి. అప్రకటిత అనడానికి ఏముంది.. గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి ...మిగతాది 2 లో

## రైతు బంధు.. ఇక రైతు భరోసా




**జయభేరి, హైదరాబాద్, మార్చి 11:**

తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతు బంధు పథకం రైతు భరోసాగా మారబోతోంది. పేరు మారడంతోపాటు ఆర్థికసాయం కూడా పెరగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు నాలుగు పథకాలను ప్రారంభించారు. మహాలక్ష్మి గ్యారంటీలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే ఎల్పీజీ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో రైతుబంధు పథకం అమలులో ఉంది. ఈ పథకం కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి ఎకరాకు రూ.10 వేల సాయం అందించింది. వచ్చే వానాకాలం నుంచి రైతుబంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చనుంది. ఈ పథతకం కింద రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.15 వేలు అందించనున్నారు. రైతుభరోసా పథకాన్ని వచ్చే వానాకాలం నుంచే అమలు చేయాని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మరో విషయం ఏమిటంటే.. రైతుభరోసా కేవలం సాగు భూములకు మాత్రమే ఇవ్వనున్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ద్వారా లక్షలాది అనర్హులకు కూడా రైతుబంధు ఇచ్చింది. సాగు చేయని గుట్టలు, కొండలు, రియల్ వెంచర్లకు కూడా రైతుబంధు ఇచ్చినట్లు గుర్తించారు. మరోవైపు ఆర్థికంగా ఉన్నవారికి రైతుబంధు ఇవ్వడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ తరుణంలో అర్హులకే రైతుభరోసా ఇచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.



## ఆస్ట్రేలియాలో దారుణ హత్యకు గురైన శ్వేత

**జయభేరి, హైదరాబాద్, మార్చి 11:**

ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను హత్య చేసి చెత్త డబ్బాలో కుక్కి అటవీ ప్రాంతంలో పడేశాడు భర్త. ఈ ఘటన ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రంలో చోటు చేసుకుంది. అయితే హత్యకు గురైన వివాహిత హైదరాబాద్కు చెందిన మహిళగా గుర్తించారు అక్కడి పోలీసులు. ప్రస్తుతం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు విక్టోరియా పోలీసులు. హైదరాబాద్కు చెందిన వివాహిత ఆస్ట్రేలియాలో దారుణ హత్యకు గురైంది ప్రేమించి పెళ్లాడిన భర్త ఆమెను హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని చెత్త డబ్బాలో కుక్కి అటవీ ప్రాంతంలో పడేశాడు. తన ఇద్దరి కుమారులను తీసుకొని తిరిగి హైదరాబాదుకు వచ్చాడు. కాప్రా బృందావన్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఉద్యోగి బాలిశెట్టి గౌడ్ పెద్ద కుమార్తె శ్వేత ఎం ఫార్మసీ కోసం 2009లో ఆస్ట్రేలియాకు వెళ్ళింది. శ్వేతకు అప్పటికే అశోక్ నగర్కు చెందిన అశోక్ రాజుతో పరిచయం అయింది. అశోక రాజు ఆస్ట్రేలియాలో సాఫ్ట్వేర్ గా పని చేస్తున్నాడు. 2012లో హైదరాబాదులో వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు.ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రంలో పాయింట్ కుక్లో స్థిరపడ్డారు. అయితే ఇద్దరి మధ్య కొంతకాలంగా ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## హత్యకు గురైన శ్వేత

మనస్పర్థలు వస్తూ ఉన్నాయి. ఈనెల 5న చివరిగా తల్లిదండ్రులతో ఫోన్ మాట్లాడిన శ్వేత తరచూ గొడవలు జరుగుతున్నాయని భర్తపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య ఈనెల 5న గొడవ జరగ్గా అశోక్ రాజు, శ్వేత గొంతు నిలిమి హత్య చేశాడు. అనంతరం చెత్త డబ్బాలో కుక్కి కారులో 82 కిలోమీటర్ల దూరంలో బక్రీద్ ప్రాంతంలో పడవేశాడు. అనంతరం హైదరాబాద్‌కు వచ్చిన భర్త కుమారుడ్ని భార్య తల్లిదండ్రులకు అప్పగించి విషయాన్ని తెలియజేశాడు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి.. బాలిశెట్టి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహాన్ని తీసుకొచ్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విదేశాంగ శాఖ మంత్రికి కిషన్ రెడ్డి లేఖ రాసినట్లు తెలిపారు. అశోక రాజును అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కేసు నమోదు చేసుకున్న విక్టోరియా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఆస్ట్రేలియాలోని విక్టోరియాలో తెలంగాణకు చెందిన వివాహిత దారుణ హత్యకు గురయ్యారు. హైదరాబాద్ కు చెందిన మాదగాని బాల్శెట్టిగౌడ్ కుమార్తె చైతన్య (శ్వేత).. తన భర్త అశోక్ రాజ్ తో కలిసి విక్టోరియా రాష్ట్రంలోని పాయింట్ కుక్ సమీపంలో గల మిర్కావేలో నివాసం ఉంటున్నారు. వీరికి మూడేళ్ల బాబు ఉన్నాడు. కొద్ది రోజుల క్రితమే చైతన్య భర్త అశోక్ రాజ్ తో కలిసి విదేశాలకు వెళ్లారు. వారి ఇంటికి 86 కి.మీ దూరంలోని చెత్తబుట్టలో శనివారం ఆమె మృతదేహం లభ్యమైంది. విక్టోరియాలోని బక్లీలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానికుల సమాచారంతో మృతదేహాన్ని పోలీసులు పరిశీలించారు. భర్తే ఆమెను హతమార్చినట్లు గుర్తించారు. భార్యను చంపిన అనంతరం కుమారుడిని తీసుకుని అశోక్ రాజ్ హైదరాబాద్ వచ్చాడు. అత్తగారింట్లో కొడుకుని వదిలిపెట్టి తిరిగి ఆస్ట్రేలియా వెళ్లిపోయాడు. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన విక్టోరియా పోలీసులు భర్తే నిందితుడని తేల్చారు. ప్రస్తుతం అతన్ని అరెస్ట్ చేసినట్లు సమాచారం. మరోవైపు, ఏపీకి చెందిన ఓ వైద్యురాలు ఆస్ట్రేలియాలో ప్రమాదవశాత్తు మృతి చెందారు. కృష్ణా జిల్లా ఉంగుటూరుకు చెందిన యువ వైద్యురాలు వేమూరు ఉజ్వల (23) ఆస్ట్రేలియా గోల్డ్ కోస్ట్ లోని బాండ్ విశ్వ విద్యాలయంలో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. ప్రస్తుతం ఆమె రాయల్ బ్రిస్బేన్ ఉమెన్స్ ఆస్పత్రిలో పని చేస్తున్నారు. ఈ నెల 2న స్నేహితులతో కలిసి సరదాగా ట్రెక్కింగ్ వెళ్లిన ఆమె ప్రమాదవశాత్తు కాలు జారి లోయలో పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని స్నేహితులు తల్లిదండ్రులకు చేరవేశారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోక సంద్రంలో మునిగిపోయారు. ఉజ్వల తనకు ఇష్టమైన విభాగంలో పీజీ చేసి ఉన్నత స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారని.. ఇంతలోనే ఇలా మృత్యువు కబళించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గన్నవరంలోని స్వగ్రామానికి వైద్యురాలు ఉజ్వల మృతదేహం శనివారం చేరుకుంది. ఈ క్రమంలో ఆమె పార్థివ దేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు భోరున విలపించారు. ఉంగుటూరు మండలం ఎలుకపాడులో అంత్యక్రియలు నిర్వహించారు.

## తన జీవితాన్ని దేశ సేవకు అంకితం

ఆర్మీలో అత్యున్నత పదవి చేపట్టింది. ఇటీవలే చెన్నైలోని ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఇనాయత్.. మిలిటరీ ఇంటెలిజెన్స్ విభాగంలో లెఫ్టినెంట్గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జరిగిన పాసింగ్ ఔట్ పరేడ్కు ఆమె తన తండ్రి యూనిఫాం ధరించి అక్కడున్న వారందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సందర్భంగా ఆమెకు స్వాగతం పలుకుతూ ఇండియన్ ఆర్మీ పోస్టు పెట్టింది. ఆర్మీ డాటర్ లెఫ్టినెంట్ ఇనాయత్ వాట్స్కు స్వాగతం అంటూ ట్వీట్ చేసింది. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. ఇనాయత్ ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 2023 ఏప్రిల్లో ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ లో చేరింది. కాగా, చండీగఢ్కు చెందిన మేజర్ నవ్నీత్ వాట్స్ 3 గోర్ఖా రైఫిల్స్ రెజిమెంట్లోని 4వ బెటాలియన్లో విధులు నిర్వర్తించారు. 2003 నవంబర్లో శ్రీనగర్లో ఆర్మీ చేపట్టిన ఉగ్రవాద ఏరివేత చర్యల్లో ఆయన అమరుడయ్యారు. ఆ సమయంలో అత్యున్నత ధైర్యసాహసాలను ప్రదర్శించిన మేజర్ నవ్నీత్ వాట్స్కు కేంద్రం శౌర్య పురస్కారం ప్రకటించింది.


## ఎన్నికల షెడ్యూల్ విడుదలపై ఈసీ ఆదేశాలు

అనుగుణంగా వ్యూహ, ప్రతివ్యూహాలను రూపొందించుకుంటోన్నాయి. లోక్సభతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఏపీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఒడిశాలో బిజూ జనతాదళ్, అరుణాచల్ ప్రదేశ్లో భారతీయ జనతా పార్టీ, సిక్కింలో సిక్కిం క్రాంతికారి మోర్చా బీజేపీ సంకీర్ణ కూటమి అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. 2019 తరహాలోనే దేశవ్యాప్తంగా మొత్తం ఏడు దశల్లో పోలింగ్ పూర్తి అయ్యేలా కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు షెడ్యూల్ను రూపొందించినట్లు చెబుతున్నారు. ఏప్రిల్ రెండోవారంలో తొలి దశ పోలింగ్ ఉండొచ్చు. మే 18 లేదా 20వ తేదీ నాటికి పోలింగ్ ప్రక్రియ మొత్తం పూర్తి అవుతుంది. అదే నెల చివరి వారం నాటికి కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయంగా కనిపిస్తోంది. గడువు సమీపించిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్.. ఈ మధ్యాహ్నం దేశ రాజధానిలో అత్యున్నత సమావేశాన్ని నిర్వహించింది. కేంద్ర ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించే 2,150 మంది ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఏఏఎస్ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల, ప్రవర్తన నియమావళిపై వారికి అవగాహన కల్పించింది ఈసీ. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన వారిపై కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. డబ్బు, మద్యం పంపిణీపై దృష్టిసారించాలని సూచించారు. ఓటు హక్కు వినియోగంపై బూత్ స్థాయిలో ప్రజల్లో చైతన్యాన్ని కల్పించాలని అన్నారు.

## కాంగ్రెస్ కైట్.. కహానీ..

హోదాలో కేసీఆర్ ఎలాంటి దాపరికం లేకుండా మజ్లిస్, బీఆర్ఎస్ లు మిత్రులు అని బహిరంగంగానే ప్రకటించేశారు. అయితే మజ్లిస్ రాజకీయ ప్రస్థానాన్ని గమనిస్తే.. ఆ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచీ కూడా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీతోనే మిత్రత్వం నెరపింది. రాష్ట్ర విభజన తరువాత కూడా అదే విధానాన్ని కొనసాగించింది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం ఆ పార్టీతోనే చెట్టాపట్టాలేసుకు తిరిగింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం ఎంఐఎం అధినేత ఒవైసీ ఆయనతో భుజం భుజం కలిపి నడిచారు. అధికారం మారిన తరువాత ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. అందుకే మజ్లిస్ పార్టీ విధానం, లక్ష్యం కూడా పాతబస్తీలో తన పట్టు నిలుపుకోవడమేనని పరిశీలకులు విశ్లేషిస్తుంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ బీఆర్ఎస్ కు దూరం జరిగే ప్రయత్నాలు ప్రారంభించారు. ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ ఓటమి పాలౌతుందన్న అంచనాలు, సర్వేలు వెలువడటం మొదలు పెట్టినప్పటి నుంచే బీఆర్ఎస్, మజ్లిస్ మధ్య మైత్రీ బంధం సడలిందని పరిశీలకులు ఉదాహరణలతో సహా విశ్లేషణలు చేశారు. రేవంత్ సీఎం పగ్గాలు అందుకున్న తరువాత సందేహాలకు అతీతంగా బీఆర్ఎస్ కు మజ్లిస్ దూరం జరిగిందని తేలిపోయింది. మేడిగడ్డ సందర్శనకు రేవంత్ సర్కార్ ఆహ్వానాన్ని మజ్లిస్ మన్నించింది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో పాటు మేడిగడ్డ సందర్శనకు వెళ్లారు. బీఆర్ఎస్ ఆ ఆహ్వానాన్ని మన్నించలేదు. మేడిగడ్డ సందర్శనకు వెళ్లలేదు. లెక్క చేయకుండా మజ్లిస్ ఎమ్మెల్యేలు మాత్రం తాము కాంగ్రెస్ తోనే ఉన్నామని చాటేందుకు మేడిగడ్డ సందర్శన కార్యక్రమాన్ని ఉపయోగించుకున్నారు. మద్యం కుంభకోణం కేసు విషయంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లభించిన, వెసులు బాట్లను కాంగ్రెస్ ఉదాహరణలుగా చూపుతూ ఆ రెంటి రహస్య మైత్రినీ ఎండగడుతూ వచ్చింది. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ అవినీతికి బ్రాండ్ అన్న ఆరోపణలను సైతం కాంగ్రెస్ గతంలోనే చేసింది. అప్పట్లో ఈ విషయాలను వేటినీ పట్టించుకోని మజ్లిస్ రాష్ట్రంలో బీఆర్ఎస్ గద్దె దిగడంతోనే కాంగ్రెస్ ఆరోపణలు వాస్తవమేనంటూ గళం సవరించుకుంది. మజ్లిస్ బీఆర్ఎస్ కు దూరం జరగడం, కాంగ్రెస్ కు దగ్గరవ్వడం అనూహ్య పరిణామం ఏమీ కాదు. ఎందుకంటే పాత బస్తీలో తన పట్టు నిలుపుకోవాలంటే మజ్లిస్ కు రాష్ట్రంలో అధికార పార్టీ అండ అవసరం. రేవంత్ రెడ్డి సర్కార్ కు అవసరమైన మెజారిటీ కంటే నాలుగైదు సీట్లు మాత్రమే అధికంగా ఉన్నాయి. ఆ పార్టీ గురించి తెలిసిన వారంతా అనుమానమే అంటున్నారు. అసంతృప్తి బీజాలు మొలకెత్తి, జంపింగుల భయం ఆ పార్టీని, అలాగే ముఖ్యమంత్రి ను వెన్నాడుతూనే ఉంటుంది. అందుకే రేవంత్ తన ప్రభుత్వాన్ని సుస్థిరంగా కొనసాగించే ధీమా కోసం ఆయన మజ్లిస్ మైత్రిని మద్దతును సహజంగానే కోరుకుంటారు. పరస్పర ప్రయోజనాల పరిరక్షణలో భాగమే మజ్లిస్, కాంగ్రెస్ దోస్తానా అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్



జయభేరి, భద్రాచలం:

భద్రాచలం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ గ్రౌండ్ లో జరిగిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు, ఎమ్మెల్యేలు,అధికారులుహ జరయ్యారు.

సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో పేదవాళ్లు రాసుకుని గుర్తుంచుకునేది ఈ రోజు. దశాబ్ద కాలంగా పేదలు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సహకారం చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ప్రకటించిన గ్యారెంటీ అమల్లో భాగంగా భద్రాద్రి, శ్రీ సీతారామచంద్రుల స్వామి పాదాల సన్నిధిలో ఈరోజు అధికారికంగా ఇందిరమ్మ ఇండ్ల గృహ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది.

గత ప్రభుత్వ హయాంలో ఇంటి పత్రాలు పొందని వారికి సైతం ఈరోజు భద్రాద్రి రాముడు సాక్షిగా ఇంటి పత్రాలను అందజేస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురు చూస్తున్న పేద బడుగు బలహీన వర్గాలు ఇందిరమ్మ ఇండ్లను ఈరోజు రాములవారి సన్నిధి నుంచి రాష్ట్ర ప్రజలు పొందడం శుభ దినం. గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అటకెక్కించింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల గురించి గత బిఆర్ఎస్ పాలకులు చాలా అపహస్యంగా మాట్లాడారు. అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటాడు.. బిడ్డ వస్తే ఎక్కడ ఉంటది.. బర్రెను ఎక్కడ కట్టాలి గొర్ల మేకలను ఎక్కడ పెట్టాలి అంటూ చాలా చులకనగా అపహస్యం చేస్తూ మాట్లాడిన కేసీఆర్ రెండు గదుల ఇల్లు ఇస్తానని ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీలు బిఆర్ఎస్ కోసమో.. బిఆర్ఎస్ మెప్పుకోసమో ప్రకటించినవి కావని అన్నారు.

కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలను పక్కదారి పట్టించిన గత బిఆర్ఎస్ పాలకులు. కాంగ్రెస్ ఇచ్చిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఆరు గ్యారెంటీలను ఎన్నికల ముందు ప్రకటించాం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి 10 లక్షల కు పెంచడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు జీరో బిల్లు అమలు చేశాం. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తూ భద్రాద్రి రాముడు సన్నిధి సాక్షిగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ఈరోజు ప్రారంభించాం. దళిత గిరిజనులకు ఇల్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు, మిగతా వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వబోతున్నాం. బిఆర్ఎస్ మాదిరిగా హామీలు ఇచ్చి విస్మరించం. బడ్జెట్లో నిధులు కేటాయించిన తర్వాతే పథకాలను ప్రారంభిస్తున్నామనిఅన్నారు. రాష్ట్ర బడ్జెట్ పూర్తి స్థాయిలో పెట్టుకోకున్నప్పటికీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు కేటాయించాం. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఓటన్ అకౌంట్ బడ్జెట్లో 7740 కోట్ల రూపాయలు కేటాయించాం. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీల హామీల అమలుకు ఆశా, మాషీగా వ్యవహరించడం లేదు. నిధులు కేటాయించకుండా పథకాలు ప్రారంభించడం లేదు. రెండు గదుల ఇల్లు ఇస్తానని ప్రజలను మోసం చేసిన చరిత్ర ఉన్న బిఆర్ఎస్ కాంగ్రెస్ పై విమర్శలు చేయడం విడ్డూరమని అన్నారు.



కాంగ్రెస్ ప్రకటించిన హామీలకు నిధులు కేటాయించి పథకాన్ని ప్రారంభించడమే ఇందిరమ్మ రాజ్యానికి బిఆర్ఎస్ కు ఉన్న తేడా. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రూపాయి, రూపాయి పోగు చేసి ప్రతి పైసా ఈ ప్రభుత్వం ప్రజల కోసమే ఖర్చు చేస్తుంది. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుని భద్రాచలం వచ్చి రాములవారి ఆశీర్వాదం తీసుకొని పేదల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న ఈ ప్రభుత్వం ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లాంఛనంగా ప్రారంభించింది. భద్రాద్రి దేవాలయమైన పరిసర ప్రాంతాలైన గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే అభివృద్ధి జరిగింది. భద్రాద్రి లో ఏర్పాటు అయిన విద్యా, వైద్య సంస్థలు ,ప్రజలకు అందుతున్న మంచినీళ్లు, గోదావరి పైన నిర్మించిన ఫ్లైఓవర్ బ్రిడ్జిలు పరిసర ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ హయాం లోనే జరిగింది. భద్రాద్రి పరిసర అభివృద్ధికి 1000 కోట్లు, రాముల వారి ఆలయ అభివృద్ధికి వంద కోట్ల రూపాయలు ఇస్తామని మాటలు చెప్పి పైసా ఇవ్వకుండా గారడి మాటలతో ప్రజలను గత ప్రభుత్వం మభ్యపెట్టింది. భద్రాద్రి టెంపుల్, భద్రాద్రి ఆలయ పరిసర ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. యాక్షన్ ప్లాన్ ప్రకారంగా అభివృద్ధి చేస్తామని అన్నారు.



## అమిత్ షా.. వెంటనే మోడీ

జయభేరి, హైదరాబాద్, మార్చి 11

తెలంగాణపై బీజేపీ నాయకత్వం ఫోకస్ పెంచింది. రాష్ట్రంలో ఈసారి లోక్సభ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు కైవసం చేసుకునేందుకు బీజేపీ వ్యూహాలు రచిస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే 9 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ హైకమాండ్.. ఎన్నికల ప్రచారంలో దూసుకుపోయేందుకు సిద్ధమవుతోంది. ఇందుకోసం షెడ్యూల్ కూడా రెడీ అవుతోంది. మంగళవారం బీజేపీ ముఖ్యనేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. పార్టీ శ్రేణులతో సమావేశం కానున్న అమిత్ షా.. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వారికి దిశానిర్దేశం చేయనున్నారు.హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలో భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు, పార్టీ ఆఫీస్ బేరర్లతో సమావేశం కానున్న అమిత్ షా.. పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నారు. ప్రతి బూత్ లో ఓటర్లను సమీకరించేందుకు.. ఇతర రాష్ట్రాల్లో అవలంభించిన విధానం గురించి హోంమంత్రి నేతలకు సూచించే అవకాశం ఉంది. అంతేకాకుండా.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు హోంమంత్రి తెలియజేస్తారు. ప్రధాని మోదీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనున్నారు. ఇదిలాఉంటే.. కొద్దిరోజుల క్రితం తెలంగాణలోని పర్యటించి ఆదిలాబాద్, సంగారెడ్డి సభల్లో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఈ నెల 16, 18, 19 తేదీల్లోనూ రాష్ట్రంలో పర్యటించబోతున్నట్టు తెలుస్తోంది. జగిత్యాల, నాగర్కర్నూల్, మల్కాజ్గిరిలో మోదీ సభలకు బీజేపీ నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మూడు పార్లమెంట్ స్థానాలకు ఇప్పటికే బీజేపీ అభ్యర్థులను కూడా ప్రకటించింది. దీంతో మోదీ సభలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్లాన్ చేస్తోంది. దీంతోపాటు 17న చిలకలూరిపేట ఎన్డీయే సభలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## మహిళల పేరుతోనే పట్టాలు



జయభేరి, ఖమ్మం, మార్చి 11

బడుగు వర్గాల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ ఇళ్లని.. పేదల కష్టాలు చూసి ఆనాడు ఇందిరాగాంధీ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాచలంలో ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. భద్రాచలం స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని పథకం ప్రారంభించానని.. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని.. పేదల కలల మీద కేసీఆర్ ఓట్ల వ్యాపారం చేశారని మండిపడ్డారు. చ్చే ఐదేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందజేస్తామని రెవెన్యూ, గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం, మణుగూరు పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు భద్రాచలం వచ్చిన సందర్భంగా పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సోమవారం సీఎం అధికారికంగా ప్రారంభిస్తారని పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగానే ఈ పథకాన్ని ప్రారంభిస్తామన్నారు.ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఈ పథకం కింద 3,500 ఇళ్లు మంజూరు చేయనున్నారు. ఈ పథకం కింద ప్రతి లబ్ధిదారుడికి రూ.5 లక్షలు మంజూరు చేస్తామన్నారు. అర్హులైన వారికి కూడా ఈ పథకం అందుబాటులో ఉంటుందని తెలిపారు. భద్రాద్రి రాముడి సాక్షిగా ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఈ పథకం లక్ష్యమని చెప్పారు. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాంమని.. పదేళ్లు చెప్పిన కథనే మళ్లీ మళ్లీ చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. అందుకే కేసీఆర్ పాలనను బొందపెట్టి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏ ఊరిలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో ఆ ఊర్లోనే ఆయన ఓట్లు అడగాలని.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. 'ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ కు ఓ బలమైన బంధం ఉంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించాం. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించాం. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.' అని రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ఇచ్చిన హామీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకూ పట్టాలు ఇస్తాం. భద్రాచలం అభివృద్ధికి మా వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉంది.' అని భట్టి పేర్కొన్నారు.

**'రామయ్యను కేసీఆర్ మోసం చేశారు'**

అటు, భద్రాద్రి రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని.. ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని.. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తే.. తాము పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని స్పష్టం చేశారు.మరోవైపు సీఎం జిల్లా పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం పర్యటనకు 15 మంది అదనపు ఎస్పీలు, 35 మంది డీఎస్పీలు, 55 మంది సీఐలు, 320 మంది కానిస్టేబుళ్లు, 65 మంది మహిళా పీసీలు, 230 మంది హోంగార్డులు ఉంటారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు..అంతకు ముందు సీఎం రేవంత్ భద్రాచలం సీతారాముని ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో, వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఉన్నారు

# మీ ఆకలిని బట్టి తినండి.. నిర్ణీత కొలత ప్రకారం కాదు

» ప్రాంతీయ, కాలానుగుణమైన, సాంప్రదాయ మరియు సాధారణమైన ఆహారాన్ని తినండి (ఘర్ కా ఖానా): రుజుతా దివేకర్, సెలబ్రిటీ న్యూట్రిషనిస్ట్

**జయభేరి, హైదరాబాద్, మార్చి 11:**



ప్రాంతీయ, సీజనల్, సాంప్రదాయ మరియు సాధారణమైన ఆహారాన్ని తినండి అని నగరంలోని FICCI లేడీస్ ఆర్గనైజేషన్ (FLO)లో సభ్యులుగా ఉన్న 300 మంది ప్రేక్షకులను ఉద్దేశించి హోటల్ తాజ్ దక్కన్ లో జరిగిన ఓ కార్యక్రమంలో సెలబ్రిటీ న్యూట్రిషనిస్ట్ రుజుతా దివేకర్ అన్నారు. రుజుతా, పోషకాహార నిపుణుడు, రచయిత్రి మరియు ఆరోగ్య న్యాయవాది, FLO చైర్పర్సన్ రీతూ షాతో సంభాషణలో ఉన్నారు. మీ ఆకలిని బట్టి తినండి, నిర్ణీత కొలత ప్రకారం కాదు. తినడానికి పుట్టినట్లు తినవద్దు, జీవించడానికి తినండి అని ఆమె చెప్పింది. ఆమె 'ది 40 మంత్రం' గురించి మాట్లాడుతూ.. వయస్సు తీసుకువచ్చే మార్పులను ఎలా నావిగేట్ చేయాలి అనే దాని పైన మాట్లాడారు. వృద్ధాప్యం మనోహరమైనది. ఇది శాపం కాదు. ఇది జీవ ప్రక్రియ. వృద్ధాప్యం ఒక వరం. కాబట్టి 40 ఏళ్లు వచ్చిన తర్వాత జాగ్రత్తలు తీసుకుంటే చింతించకండి. అంతకుముందే మీరు దానిని జాగ్రత్తగా చూసుకోవడం ప్రారంభించి ఉండాలి. 1947లో సగటు భారతీయ మహిళ ఆయుర్దాయం 40 నుండి 42 సంవత్సరాలు, కానీ ఇప్పుడు అది 75 సంవత్సరాలు మరియు ఇంకా ఎక్కువగా ఉండవచ్చు. కాబట్టి సునాయాసంగా వృద్ధాప్యం కు ప్రయాణించాలి. వృద్ధాప్యం జరుపుకోవాలి. నెలల తరబడి రుతుస్రావం జరగకపోతే లేదా ఆగకుండా పీరియడ్స్ వస్తే, దుంపలు, కాయధాన్యాలు, శనగలు, మూంగ్ దాల్ మరియు అరటి వంటి తాజా పండ్ల వంటి కొన్ని ఆహారాలను ఆమె సూచించింది. మీరు సరైన ఆహారం లేదా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోనప్పుడు సమస్య ప్రారంభమవుతుంది. మంచి ఆహారం తినండి. బాగా వ్యాయామం చేయండి. 'కుత్తా' (కుక్క) లాగా వ్యాయామం చేయవద్దు. మనిషిలాగే వ్యాయామం చేయండి. కాబట్టి మరుసటి రోజు మీరు దానిని కొనసాగించాలనే ఉత్సాహం ఉండే విధంగా వ్యాయామం చేయండి అని ఆమె చెప్పింది



మంచి నిద్ర గురించి ఆమె మాట్లాడుతూ.. 'మంచి నిద్ర చాలా ముఖ్యం. రాతే జాగే రహేంగే థో, జవానీ కో దెంగే (రాత్రంతా నిద్రపోకుండా మెలకువగా ఉంటే, త్వరలో మీ యవ్వనాన్ని కోల్పోతారు). స్త్రీలు రాత్రి పూట మరియు పురుషులు పగటిపూట హార్మోన్లను ఉత్పత్తి చేస్తారు. కాబట్టి మంచి ఎనిమిది గంటల నిద్ర తప్పనిసరి. నిద్రపై దృష్టి పెట్టండి. సరిగ్గా తినండి, ఆపై తీసుకున్న ఏదైనా ఆహార పదార్థాలు పని చేస్తాయి. నెయ్యి స్వతహాగా లిపోలిటిక్. ఇది ఇతర కొవ్వులను విచ్ఛిన్నం చేసే కొవ్వు. ఆమె తినడానికి సిఫార్సు చేసిన కొన్ని ఆహారాలలో నెయ్యి ఒకటి. ఆమె సూచించిన ఇతర ఆహారం తెలుపు వెన్న (మక్కన్). వైట్ బటర్ వెన్న యొక్క సహజమైన, ప్రాసెస్ చేయని సంస్కరణ మరియు ఆరోగ్యకరమైన కొవ్వులను కలిగి ఉంటుంది. మలై సహాయంతో దీన్ని ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఆమె సూచించిన ఇతర ఆహారాలు మిల్లెట్, తాజా కాలానుగుణ ఆహారాలు. మీ ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడం కేవలం సుదీర్ఘ జీవితాన్ని తీసుకురాదు; ఇది ధనవంతులను తెస్తుంది, "అని FLO చైర్పర్సన్ రితూ షా తన స్వాగత ప్రసంగం చేశారు. ఆమె మంత్రం, 'ఈట్ లోకల్, థింక్ గ్లోబల్' అనేది కేవలం నినాదం మాత్రమే కాదు, ప్రపంచం అందించే అత్యుత్తమమైన వాటిని ఆలింగనం చేసుకుంటూ మన మూలాలతో మళ్లీ కనెక్ట్ అవ్వడానికి ఒక లైఫ్ లైన్. రుజుతా మనదేశంలో ఇంటి పేరుగా మారింది, మన నగరాల నిశ్శబ్ద మూలల్లో గృహిణుల నుండి కరీనా కపూర్, అనిల్ అంబానీ వంటి ప్రముఖుల వరకు, ప్రపంచ వేదికపై నడిచే ప్రతి ఒక్కరికీ మార్గనిర్దేశం చేస్తుంది. ఇరవై సంవత్సరాలకు పైగా కొనసాగిన ఆమె పని, సరిగ్గా తినడం, బాగా జీవించడం యొక్క పరివర్తన శక్తికి నిదర్శనం. ఆమె పుస్తకాలు, భాషలలో మిలియన్ల మంది జీవితాలను తాకాయి, మెరుగైన ఆరోగ్యం వైపు ప్రయాణంలో దేశానికి స్ఫూర్తినివ్వడం కొనసాగించండి రీతు తెలిపారు. ఈ రోజు, 40+ మంత్రాన్ని అర్థం చేసుకోవడానికి కలిసి ప్రయాణం ప్రారంభిద్దాం ఆరోగ్యం, అందం మరియు దయ మరియు జ్ఞానంతో హార్మోన్ల యొక్క క్లిష్టమైన నృత్యాన్ని నావిగేట్ చేయండి. మీ ఆత్మ పోషణ మరియు శక్తివంతంగా ఉన్నప్పుడు వయస్సు అనేది ఒక సంఖ్య అని బాగా తెలుసుకుని, రాబోయే సంవత్సరాలను ఉత్సాహంతో మరియు ఆనందంతో స్వీకరించడానికి ఇది ఆహ్వానం అన్నారు రితు. 45 నిమిషాలకు పైగా సాగిన సెషన్కు 300 మంది FLO సభ్యులు హాజరయ్యారు మరియు ప్రశ్నోత్తరాల సెషన్తో ముగించారు.



## మెరుగైన వైద్యం లక్ష్యంతోనే బస్తీ దవాఖానాలు

» ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

చర్లపల్లి డివిజన్ EC నగర్ లో సోమవారం బస్తీ దావఖానా ప్రారంభోత్సవ కార్యాక్రమాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తో కలిసి బస్తీ దావఖానా ప్రారంభోత్సవం చేసారు. ఎమ్మెల్యే మాట్లడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంభాలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేందుకు బస్తీ దవఖానాలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలందరు సద్వినియోగం చేసుకుకోవాలన్నారు. వైద్యం కోసం పేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా బస్తీలలో దవఖానాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బస్తీ దవఖానాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రస్తుతం చిన్న, చిన్న అనారోగ్య సమస్యలకు కూడా ప్రైవేటు ఆసుపత్రులలో వేలాదిరూపాయల ఖర్చు అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో DMHO రఘునందన్ స్వామి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసినారు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్ధనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం సంతోషకరం.

**జయభేరి, ఉప్పల్**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా ముస్లిం సోదరి సోదరమణులకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తి శ్రద్ధలతో పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రతిదినం రోజా (ఉపవాసాలు) తరావి, నమాజ్లతో ముస్లిం ప్రజలందరు విజయవంతంగా పూర్తిచేసుకోవాలని ఆకాంక్షించారు.

**జయభేరి, మేడిపల్లి**



## మల్లికాంబ మనోవికాస కేంద్రానికి వ్యాన్ల బహుకరణ

» వర్చువల్ ద్వారా బస్సులను ప్రారంభించిన సంగీత పాఠశాల అధినేత వీణా పందిరి

**జయభేరి, వరంగల్, మార్చి 11 :**

వికలాంగులతో కలిసి రిబ్బన్ కట్ చేసి బస్సులను ప్రారంభిస్తున్న మల్లికాంబ నిర్వాహకురాలు రామలీల. నూతన బస్సులతో మల్లికాంబ మనోవికాస కేద్రం నిర్వాహకులు, మానసిక వికలాంగులు అమెరికాలోని వర్జీనీయకు చెందిన నోట్స్ ఎన్ బీట్స్ సంగీత పాఠశాల అధినేత హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి రెండు స్కూల్ వ్యాన్లను బహుకరించారు. ఈ మేరకు సంగీత పాఠశాల అధినేత వీణా పందిరి సోవ వారం మల్లికాంబ మనోవికాస కేంద్రంలో వ్యాన్లను వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా జూమ్ కాల్ ద్వారా వీణా పందిరి మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులతో పాటు మానసిక దివ్యాంగులుతో మాట్లాడి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు మనోవికాస కేంద్రానికి పొంటి సహాయ సహకారాలు కావాలన్న తన దృష్టికి తీసుకువస్తే సహాయం చేస్తానన్నారు. మా సంగీత పాఠశాల ఆద్వర్యంలో చాలా సంవత్సరాలుగా స్వచ్ఛంద సంస్థలు, వికలాంగ సంస్థలకు | ఎన్నో సహాయ సహకారాలు చేశామన్నారు. ఆనంతరం మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకురాలు బండా రామలీల 3 మాట్లాడుతూ మా సంస్థకు బహుకరించిన వ్యాన్ల తో మానసిక వికలాంగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుదన్నారు. 3 వ్యాన్లు బహుకరించిన వీణా పంపిరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మల్లికాంబ సంస్థ ఈసీ మెం బర్ కోడం కళ్యాణ్, సిబ్బంది, మానసిక వికలాంగులు పాల్గొన్నారు.




## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

» ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**




ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో కల్యాణ లక్ష్మి/షాదిముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి చెక్కుల పంపిణి చెసారు. ఎమ్మెల్యే మాట్లడుతూ.. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని 134 మందికి కళ్యాణాలక్ష్మి/షాదిముబారక్ పథకం కింద మొత్తం 1కోటి34లక్షల15,544రూపాయలను ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్ GHMC స్టాండింగ్ కమిటీ మెంబెర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లబ్ధిదారులకు ఆ మొత్తం చెక్కులను అందజేసారు. పేదల ఇండ్లలో జరుగుతున్న పెండ్లిళ్లకు ఆడపడుచు కట్నంగా కళ్యాణ లక్ష్మి/షాదిముబారక్ చెక్ లు నేరుగా తమ చెంతకే చేరుతుండడంతో నారి లోకం హర్షం వ్యక్తం చేస్తోంది. పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తున్నారని అన్నారు.
ఈ కార్యక్రమం లో MRO వాణి రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జేన్ శేఖర్, హబ్సిగుడా కార్పొరేటర్ చేతనా హరీష్, రామాంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణీ, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదులకొండల్ రెడ్డి, కౌకొండ రెడ్డి, శ్యామ్, బాలు తదితరులు పాల్గోన్నారు.

## పవర్ లిఫ్టింగ్ ఏషియన్ పోటీల్లో సత్తా చాటిన ప్రణయ్

» మూడు స్వర్ణాలు కైవసం

**జయభేరి, ఉప్పల్ :**




పవర్ లిఫ్టింగ్ ఏషియన్ పోటీలలో ఉప్పల్ శేషసాయి నగర్ కు చెందిన యువ లిఫ్టర్ జొన్నపల్లి ప్రణయ్ రాజ్ మూడు స్వర్ణాలు కైవసం చేసుకుని సత్తా చాటారు. ప్రపంచ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి పదవ తేదీ వరకు కిర్గిస్తన్ దేశ రాజధాని బిష్కెక్ నగరంలో పవర్ లిఫ్టింగ్ ఆసియన్ ఓపెన్ ఛాంపియన్షిప్ 2024 పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రణయ్ రాజ్ అండర్ 19 విభాగం డెడ్ లిఫ్ట్ లో 135 కిలోలు, బెంచ్ ప్రెస్ లో 65 కిలోలు, స్కాట్ లో 82.5 కిలోలు మొత్తం 282.5 కిలోల బరువు ఎత్తి మూడు స్వర్ణాలు గెలుపొందారు. ఉప్పల్ లోని శేషసాయి నగర్ లో నివసించే జొన్నపల్లి క్రాంతి రాజు, శశికళ దంపతుల కుమారుడైన ప్రణయ్ రాజ్ ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణయ్ రాజ్ తల్లిదండ్రులు మాట్లాడుతూ.. డబ్ల్యు.పీ.సీ. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఇంటూరి రేఖ పర్యవేక్షణలో నగర శివారులోని కొల్లూరులో గల వీ.టీ.డీ. ఫిట్నెస్ సొల్యూషన్స్ జిమ్ లో ఈ పోటీల కోసం ప్రత్యేక శిక్షణ పొందాడు అని తెలిపారు.
విదేశీ గడ్డపై దేశ, రాష్ట్ర పేరు ప్రతిష్ఠలు పెంచే విధంగా విజేతగా నిలిచి మన జాతీయ పతాకాన్ని చేబూని స్వర్ణ పతకాలు అందుకోవడం తమకు గర్వంగా ఉందని అన్నారు. ఈ విజయానికి కారణమైన డబ్ల్యు.పీ.సీ పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు ఇంటూరి రేఖ కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కె గర్వకారణం ప్రణయ్ రాజ్.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రణయ్ రాజ్ ప్రతిభ ని గుర్తించి అతని విజయాన్ని అభినందించాలి, ప్రణయ్ కి ఒక మంచి నజరానా నగదు బహుమతి తో పాటు, కె క్రీడా కారులు గా ప్రణయ్ కి మంచి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి అతని సేవలు వాడుకోవాలి.. ప్రణయ్ రాజ్ తల్లి తండ్రులకి ప్రత్యేకంగా అభినందనలు, ప్రణయ్ కి ఇష్టం ఉన్న రంగాన్ని ఎంచుకోవడానికి తల్లిదండ్రులు అందించిన తోడ్పాటు ఎంతో గొప్ప ది.

## మ్యాజిక్ బస్ ఇండియా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

» మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే ప్రగతి సాధ్యం




**జయభేరి, మార్చి 11 :**

నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ముందడుగు వేయాలని ఎస్ ఐ వీరస్వామి పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా బొల్లారం లోని పాఠశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అంతేకాక ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకొని ఆర్థికంగా ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ విజయ భార్గవి, లాయర్ అనిల్ స్టీవెన్, ఏ ఎన్ ఎం ఉమ, స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ శాంతి సాగర్ రావ్, టీఎంఓస్ లావణ్య, సుమ, నటరాజ్, భవాని, శైలజ, రెహన, కీర్తి, బిందు, సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కార్మికులకు పీఆర్సీ పెంపు

- ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది:- వజ్రేష్ యాదవ్
- సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**జయభేరి, మేడ్చల్ :**

ఆర్టీసీ సంస్థ ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 21 శాతం పీఆర్సీ ప్రకటించిన సందర్భంగా సోమవారం మేడ్చల్ ఆర్టీసీ బస్సు డిపో లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ల చిత్రపతలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ఆర్టీసీ కార్మికుల శ్రమను దోచిన గత ప్రభుత్వం కార్మికులను పట్టించుకోలేదని కార్మిక శ్రేయస్సు కోరే ప్రజా నాయకుడు సీఎం రేవంత్రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా పాలనను అందిస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో పీఆర్సీ ఇస్తే పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ కార్మికులను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీ లలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల, రూ.500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు రమణారెడ్డి,మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పోచయ్య, రేగు రాజు, మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అలియాబాద్ లో ఘనంగా మల్లికార్జున స్వామి జాతర



**జయభేరి, మార్చి 11 :**

భక్తి శ్రద్ధలతో మల్లికార్జునస్వామి జాతర అలియాబాద్ లో కన్నుల పండుగగా జరిగింది. సోమవారం మల్లికార్జునస్వామి కల్యాణం, అగ్నిగుండాలు తొక్కుట, బోనాల ఊరేగింపుతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దాతల సహకారంతో స్వామివారికి పెద్దగొల్ల గుర్క రాములు, సురేశ్ రెడ్డి కిరీటం, మీసాలు, పాదుకలు సమర్పించారు. మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా ఆలయాబాద్, లాల్ గడి మలక్ పేట్, జగన్ గూడ, బాబాగూడ, పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్ యాదవ్, అశోక్, మాజీ సర్పంచ్లు గుర్క కుమార్ యాదవ్, ఎల్లయ్య, రైతుబంధు మాజీ అధ్యక్షుడు కంటం కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, పెద్దగొల్ల గుర్క రాములు, సంఘం అధ్యక్షుడు చీర్ల రాములు, రాజు, గొల్లకురుమలు, భక్తులు పాల్గొన్నారు.



# డబిల్ పూర్ లో జగ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ

- నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్
- ఎంఆర్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**జయభేరి, మేడ్చల్ :**

నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కొనియాడారు. ఆదివారం రాత్రి మేడ్చల్ మండలం డబిల్ పూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఎంఆర్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రతినిధిగా, ఉప ప్రధానిగా, రక్షణ మంత్రిగా ఎన్నో అత్యున్నతమైన పదవులకు వన్నె తెచ్చిన స్ఫూర్తిదాయకమైన నాయకుడు బాబు జగ్జీవన్రామ్ అని ఆయన కొని యాడారు. చదువు ద్వారా మాత్రమే దళితు లు, గిరిజనులు, నిమ్న జాతులు వారు బాగు పడతారని బాబు జగ్జీవన్రామ్ సూచించారన్నారు. జగ్జీవన్రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ .ఎంపీపీ రజిత రాజ మల్లారెడ్డి. మాజీ సర్పంచ్ గీత భాగ్యరెడ్డి. మాజీ సర్పంచ్ సంజీవ రావు. మాజీ ఉపసర్పంచ్ గోశిక అశోక్. మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ. ఎండి ఆరిఫ్ పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి. నూతనకల్ మాజీ సర్పంచ్ కవిత జీవన్. మాజీ ఆయకట్ట చైర్మన్ కొమ్ము నరసింహ. మరియు డబిల్ పూర్ ఎస్సీ కుటుంబ సభ్యులు. పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సర్వోదయ నూతన కమిటీ



**జయభేరి, నేరేడు గొమ్ము :**

తెలంగాణ రాష్ట్ర సర్వోదయ భూదాన్ కమిటీ ఏర్పాటు చేయడానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్ మాట్లాడుతూ.. నేరేడు గొమ్మూ మండల సంబంధించిన ఈ కమిటీలో సభ్యులుగా తీసుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్వోదయ జిల్లా కమిటీ అధ్యక్షుడు రమావత్ సోమ్లా, ఉపాధ్యక్షుడు ఆరేకంటి రాములు, రాత్లావత్ కమిలి, ప్రధాన కార్యదర్శి ముక్కమల్ల చిన్న బాలయ్య, కార్యదర్శి అమరా చందు వెంకటేశ్వర్లు, కోశాధికారి బాణావత్ భరత్, సహ కార్యదర్శులు ఎస్.కె బషీర్, కాకునూరి రవి, ప్రతినిధి లోవర్త్య దశరథ్, కార్యవర్గ సభ్యులు రాత్ర వత్తు అంజి, రమావత్ చందర్ సింగ్, చాట్ల దామోదర్, సర్వోదయ మండల రాష్ట్ర సంబంధించిన వివిధ వర్గాలకు చెందిన భూధాన్ భూములు రాష్ట్రంలో 17 లక్షల తొమ్మిది వేల ఎకరాలు భూదాన్ భూములు ఉన్నట్లు తెలిపారు, కొందరు భూస్వాములు రాజకీయ నాయకులు భూమిని భూదానం ఇచ్చినట్లే ఇచ్చి వారే అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మా కమిటీ ద్వారా భూదాన్ భూములు ఉన్న ప్రతి ఒక్కరికి అందించే విధంగా చర్యలు చేపడతామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో భాస్కర్ నాయక్ పాటు జిల్లాలోని వివిధ మండలాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్లన్న కల్యాణం

- గుండ్లపోచంపల్లి మల్లన్నను దర్శించుకున్న ఈటల రాజేందర్

**జయభేరి, మేడ్చల్ :**

ప్రతి ఏటా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గుండ్లపోచంపల్లిలో అంగరంగ వైభంగా జరిపే మల్లన్న కల్యాణానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న భాజపా మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అనంతరం అయన మాట్లాడుతూ మల్లన్న స్వామి కరుణ కటాక్షాలు రాష్ట్ర ప్రజల అందరిపైనా ఉండలని అందరు అయూరు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు అయన తెలిపారు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కల్యాణంలో పాల్గొన్నారు. దేవాలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బోనాలను ఊరేగింపు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువకుల కేరింతలతో గ్రామం మార్మోగింది. సాయంత్రం దేవాలయ ఆవరణలో అగ్గి గుండాలు తొక్కే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, కౌన్సిలర్ అమరం సరస్వతి, సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, కిషన్ అశోక్, హన్మంత్, మహేష్ బిజెవైయం మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, బిజెవైయం మున్సిపల్ సెక్రటరీ సుంకు నవీన్, బాను ప్రకాష్, నరేందర్, వినోద్, నవీన్, వినయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.







# డిండి ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య

**జయభేరి, డిండి :**

డిండి మండలం కేంద్రంలో ప్రాజెక్టుల్లో దూకి యువకుడు సూసైడ్ చేసుకున్నాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునుగోడు కు చెందిన సూర్య పల్లి గిరీష్ కుమార్ వయసు 30 సంవత్సరాలు డిండి ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు మృతదేహం నీటిపై తేలుతుండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని జాలరుల సహాయంతో మృతి దేహాన్ని బయటకు తీసి బంధువులకు సమాచారం ఇచ్చి పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ హాస్పటల్ కి తరలించారు.

# వీరభద్ర స్వామి రథోత్సవం



**జయభేరి, నల్గొండ :**

దేవరకొండ నియోజకవర్గం ముదిగొండ గ్రామ శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ దేవాలయానికి అబివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జానీ యదవ్.మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ. PACS చైర్మన్లు జాల నర్సింహారెడ్డి. డాక్టర్ వెనుధర్ రెడ్డి పార్లమెంట్ కో ఆర్డినెటర్ సిరాజ్ ఖాన్ మాజీ మార్కెట్ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ మాజీ ఛైర్మన్ దేవేందర్ నాయక్ Dr. లక్ష్మీనారాయణ రేపని ఇదయ్య జైహింద్ రెడ్డి వెంకటేశ్వర రావు బిక్కు నాయక్ పాపా నాయక్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ కిన్నెర హరికృష్ణ స్థానిక ఎంపీటీసీ జీవన్ రెడ్డి నర్రా భానుచందర్ మాజీ సర్పంచ్ నర్స్య నాయక్ లక్పతి నాయక్ వెంకటయ్య భ రత్ పాండు చరణ్ సాగర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు వ్యవహారంలో ట్విస్ట్

- నాన్ బెయిలబుల్ కేసు నమోదు


**జయభేరి, హైదరాబాద్, మార్చి 11:**

తెలంగాణలో సంచలనం రేపుతున్న మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు కేసు వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనతో పాటు మరికొంతమందిపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో నాన్ బెయిలబుల్ కేసు నమోదైంది. ప్రణీత్ రావుతో పాటు ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్కుల ధ్వంసం చేయడంలో అతడికి సహకరించిన అధికారులపై ipc 409, 427, 201, 120(బీ), pdpp ఆక్ట్, ఐటీ యాక్ట్ కింద పంజాగుట్ట పోలీసులుఎఫ్ఐఆర్ నమోదు చేశారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాతి రోజు డిసెంబర్ 4న రాత్రి పంజాగుట్టలోని ఎస్ఐబీ కార్యాలయంలో హార్డ్ డిస్కులతో పాటు కంప్యూటర్లు ప్రణీత్ రావు కాల్చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అక్కడ ప్రత్యేకంగా 17 సిస్టమ్స్ ఏర్పాటు చేసుకుని రాజకీయ నేత ఫోన్లు ట్రాప్ చేసినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. అనధికారికంగా ప్రజాప్రతినిధుల ఫోన్లు ట్యాపింగ్ చేయడం ద్వారా రహస్య సమాచారం సేకరించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎస్ఐబీ అధికారాలను దుర్వినియోగం చేశారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రోజే తన వద్ద ఉన్న సమాచారం మొత్తం ఇతర హార్డ్ డిస్కులలోకి ప్రణీత్ రావు మార్చుకున్నట్లు పోలీసులు గుర్తించారు. సీసీ కెమెరాలు ఆఫ్ చేసి సాక్ష్యాలు తారుమారు చేసినట్లు ఎస్ఐబీ అధికారులకు ఆధారాలు లభ్యమయ్యాయి. దీనిపై ఎస్ఐబీ అదనపు ఎస్పీ డీ.రమేష్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపడుతున్నారు. ప్రభుత్వం మారడంతోనే ప్రణీత్ రావు రికార్డులు ధ్వంసం చేశాడని, 42 హార్డ్ డిస్క్లోని కీలక సమాచారాన్నిరిమూవ్ చేసినట్లు అధికారులు గుర్తించారు. ఎస్ఐబీ లాగర్ రూమ్లోని ల్యాప్టాప్, హార్డ్ డిస్కులతో పాటు ఫోన్ టాపింగ్ డేటా, ఫోన్ ఐఎమ్ఈఐ నెంబర్లు, కాల్ డేటా రికార్డ్ లాంటి వివరాలను సైతం ధ్వంసం చేసినట్లు తేలింది. అలాగే డేటా బేస్లో ఉన్న డేటాను మొత్తం రిమూవ్ చేసినట్లు అధికారులు గుర్తించారు.హార్డ్ డిస్కులను ధ్వంసం చేశాడనే ఆరోపణల క్రమంలో ప్రణీత్ రావును ఇప్పటికే డీజీపీ సస్పెండ్ చేశారు. కేంద్ర హోంశాఖ అనుమతి లేకుండా ప్రజాప్రతినిధుల ఫోన్లను అనధికారికంగా ట్యాప్ చేయడం చట్ట విరుద్ధమని, అందుకే సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రణీత్ రావు వ్యవహారంపై సీరియస్ అయిన ప్రభుత్వం.. వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశించారు.

ఈ క్రమంలో గత ప్రభుత్వ హాయంలో ప్రతిపక్ష నేతల ఫోన్లను ప్రణీత్ రావు ట్యాప్ చేశాడని, ప్రభుత్వం మారడంతో వెంటనే డేటాను డిలీట్ చేసినట్లు తేలింది. పంజాగుట్టలోని ఎస్ఐబీ కార్యాలయంలోని రెండు గదులను వినియోగించుకుని అనధికారికంగా కంప్యూటర్లను వాడుకున్నాడని తేలింది.

ఈ కంప్యూటర్ల కోసం ప్రత్యేకంగా ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసుకుని కొంతమంది వ్యక్తుల పేరిట ప్రొఫైల్లు తయారుచేసినట్లు దర్యాప్తులో బయటడింది.సస్పెండ్ కావడంతో ప్రస్తుతం ప్రణీత్ రావు సిరిసిల్ల జిల్లా హెడ్ క్వార్టర్స్లో ఉన్నారు. అయితే మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ ప్రభాకర్ రావు అండ చూసుకునే ప్రణీత్ రావు అనధికార కార్యక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభాకర్ రావు తన బంధువు కావడంతో ఆయన అండతోనే ఇలా చేశారనే విమర్శలు వస్తున్నాయి.



# నేటి నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు

**జయభేరి, యాదగిరిగుట్ట, మార్చ్ 11:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా గుట్టకు వచ్చిన ముఖ్యమంత్రికి ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. బ్రహ్మోత్సవాల తొలిరోజున సతీ సమేతంగా యాదాద్రీశుడికి సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పూజల అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దంపతులకు ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించారు. అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటం అందచేశారు.సీఎంతోపాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ ఉన్నారు. యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి 11 రోజులపాటు జరుగనున్నాయి.




# క్రిస్టోఫర్ కు అవార్డులే అవార్డులు

ప్రపంచ సినిమా ప్రముఖులు అందరూ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక అమెరికాలోని లాస్ ఏంజిల్స్ సిటీలో అట్టహాసంగా జరిగింది. మరి, ఈ 96వ ఆస్కార్స్ వేడుకలో ఎవరు ఎవరు విజేతలుగా నిలిచారో ఒక్కసారి చూడండి. విమర్శకుల ప్రశంసలు పొందిన దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తొలిసారి ఆస్కార్ అందుకున్నారు. ఆయన తీసిన 'ఓపెన్ హైమర్' ఈ ఆస్కార్ అవార్డుల్లో సత్తా చాటింది. మెజారిటీ విభాగాల్లో అవార్డులు కైవసం చేసుకుని ఫస్ట్ ప్లేసులో నిలిచింది.

ఆస్కార్స్ 2024 విజేతలు ఎవరో చూడండి:

ఉత్తమ సినిమా: ఓపెన్ హైమర్ (ఎమ్మా థామస్, చార్లెస్ రోవెన్, క్రిస్టోఫర్ నోలన్ నిర్మాతలు)
ఉత్తమ నటుడు: సిలియన్ మర్ఫీ (ఓపెన్ హైమర్)
ఉత్తమ నటి: ఎమ్మా స్టోన్స్ (పూర్ థింగ్స్)
ఉత్తమ దర్శకుడు: క్రిస్టోఫర్ నోలన్ (ఓపెన్ హైమర్)
ఉత్తమ సహాయ నటుడు: రాబర్ట్ డౌనీ జూనియర్ (ఓపెన్ హైమర్)
ఉత్తమ సహాయ నటి: డేవైన్ జో రాండాల్ఫ్ (ది హోల్డోవర్స్)
ఉత్తమ ఛాయాగ్రహణం: హెయటే వన్ హోయటేమా (ఓపెన్ హైమర్)
ఉత్తమ నేపథ్య సంగీతం: ఓపెన్ హైమర్
ఉత్తమ సంగీతం: ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్
ఉత్తమ పాట (ఒరిజినల్ సాంగ్): వాట్ వాజ్ ఐ మేడ్ ఫర్ (బార్బీ)ఉత్తమ అంతర్జాతీయ చిత్రం: ది జోన్ ఆఫ్ ఇంట్రెస్ట్
ఉత్తమ యానిమేటెడ్ సినిమా: ది బాయ్ అండ్ ది హిరాన్
ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్: 20 డేస్ ఇన్ మరియూపోల
ఉత్తమ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్: ద వండర్ఫుల్ స్టోరీ ఆఫ్ హెన్రీ షుగర్
ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్: ద లాస్ట్ రిపేర్ షాప్ (బెన్ ప్రౌడ్ఫుట్, క్రిస్ బ్రోవర్స్)
విజువల్ ఎఫెక్ట్స్: గాడ్జిల్లా మైనస్ వన్ (తకాషి యమజాకీ, క్యోకో షిబుయా, మకాషి తకషాకీ, తత్సుజీ నోజిమా)
ఫిల్మ్ ఎడిటింగ్: ఓపెన్ హైమర్ (జెన్నీఫర్ లేమ్
కాస్ట్యూమ్ డిజైనర్: హోలి వెడ్డింగ్టన్ (పూర్ థింగ్స్)
ప్రొడక్షన్ డిజైన్: జేమ్స్ ప్రైస్, షోనా హెత్ (పూర్ థింగ్స్)
హెయిర్ స్టయిల్ అండ్ మేకప్: నడియా స్టేసీ, మార్క్ కౌలియర్ (పూర్ థింగ్స్)
అడాప్టెడ్ స్క్రీన్ ప్లే: కార్డ్ జెఫర్సన్ (అమెరికన్ ఫిక్షన్)
ఒరిజినల్ స్క్రీన్ ప్లే: జస్టిన్ ట్రైట్, అర్థర్ హరారీ (అనాటమీ ఆఫ్ ఎ ఫాల్)



# ఆస్కారు డయాస్ పై మళ్లీ నాటు నాటు

ఆస్కార్ చరిత్రలో 'నాటు నాటు...' పాటకు, 'ఆర్ఆర్ఆర్: రౌద్రం రణం రుధిరం' చిత్రానికి ఓ ప్రత్యేకత ఉంది. 95 ఏళ్ల అకాడమీ అవార్డుల చరిత్రలో మన దేశానికి ఆస్కార్ తీసుకు వచ్చిన తొలి భారతీయ సినిమాగా రికార్డు క్రియేట్ చేశాయి. ఇప్పుడు మరోసారి 'నాటు నాటు...' పాట ఆస్కార్ స్టేజి మీద సందడి చేసింది.ఆస్కార్స్ 2024లో 'బార్బీ' సినిమాలోని 'వాట్ వాజ్ ఐ మేడ్ ఫర్' పాటకు ఆస్కార్ వచ్చింది. బిల్లీ ఐలిష్, ఫిన్నియస్ ఓ కానల్ అవార్డు అందుకున్నారు. విజేతలుగా ఆ ఇద్దరి పేర్లు అనౌన్స్ చేయడానికి ఇద్దరు అందాల భామలు వేదికపైకి వస్తున్న సమయంలో వెనుక 'నాటు నాటు...' సాంగ్ విజువల్స్ ప్లే చేశారు. పాటలో ఎన్టీఆర్, రామ్ చరణ్ వేసిన హుక్ స్టెప్ కనిపించింది.ఆస్కార్ విజేతలను ప్రకటించే ముందు నామినేషన్స్ పొందిన వాళ్ళ వివరాలతో కూడిన వీడియో ప్లే చేస్తారు. ఆ తర్వాత గత ఏడాది ఆ అవార్డు అందుకున్నది ఎవరో కూడా చూపిస్తారు. ఆస్కార్స్ 2023లో 'నాటు నాటు...' పాట విజేతగా నిలిచింది కదా! అందుకు ఆ సాంగ్ విజువల్స్ చూపించారు. అదీ సంగతి! ఆస్కార్స్ 2024లో భారతీయ సినిమాలకు గానీ, డాక్యుమెంటరీలకు గానీ అవార్డులు ఏవీ రాలేదు. 'నాటు నాటు...' సాంగ్ ఆస్కార్ స్టేజి మీద కనిపించడం ఒక విధంగా చిన్న ఊరట అని చెప్పుకోవాలి.నాటు నాటు...' పాట కంటే ముందు సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆస్కార్ అందుకున్నారు. అయితే... అది ఇండియన్ ఫిల్మ్ కాదు, ఫారిన్ ఫిల్మ్ 'స్లమ్డాగ్ మిలియనీర్'కు ఆయన అందుకున్నారు. 'నాటు నాటు...' తర్వాత ఇండియా నుంచి ఆస్కార్ అందుకునే పాటగా, ఆస్కార్స్ వరకు వెళ్లే సినిమాగా ఏది నిలుస్తుంది? అని యావత్ భారత దేశం ఎదురు చూస్తోంది.'ఆర్ఆర్ఆర్' తర్వాత సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సినిమా చేయనున్న సంగతి ప్రేక్షకులకు తెలుసు. ప్రస్తుతం ఆ సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఆ సినిమాకూ ఆస్కార్ పురస్కార గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతం అందించనున్నారు. 'ఆర్ఆర్ఆర్'కు అంతర్జాతీయ స్థాయిలో విశేష ప్రేక్షకాదరణ లభించిన నేపథ్యంలో మహేష్ సినిమా మీద విదేశీ ప్రేక్షకుల చూపు ఉంటుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఆ సినిమా ఆస్కార్స్ బరిలో ఉంటుందని చెప్పడంలోనూ సందేహాలు అవసరం లేదు. దర్శక ధీరుడు రాజమౌళి సినిమా తర్వాత మళ్ళీ రాజమౌళి సినిమాయే ఇండియాకు మరో ఆస్కార్ తెస్తుందా? లేదంటే ఇంకో సినిమా తీసుకు వస్తుందా? అనేది చూడాలి.







# బంపర్ ఆఫర్ కొట్టేసిందా?

ప్రస్తుతం మృణాళ్ఠాకూర్ టైమ్ నడుస్తున్నది. సీతారామం, హాయ్ నాన్న విజయాలతో మంచి దూకుడు మీద ఉన్నది ఈ అందాలభామ. ఈ మహారాష్ట్ర అందానికి మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. త్వరలో ప్రభాస్‌కి జోడీగా కనిపించనున్నదట మృణాళ్ఠాకూర్. వివరాల్లోకెళ్తే.. ప్రభాస్ కథానాయకుడిగా దర్శకుడు హను రాఘవపూడి త్వరలో ఓ పీరియాడికల్ డ్రామా తెరకెక్కించనున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా ఇప్పటికే మొదలైంది. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్‌ని ఎంపిక చేశారన్న వార్త సాంఘిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతున్నది. అయితే, దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. అదే నిజమైతే మృణాళ్ రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే. ప్రస్తుతం మృణాళ్ 'ఫ్యామిలీస్టార్'లో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com